జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## భద్రాద్రి కొత్తగూడెం

గురువారం | 3 | జులై | 2025 ◆ పేజీలు : 3




## భద్రాద్రి రామయ్యకు నిత్యకల్యాణం



**భద్రాచలం కల్చరల్ , జూలై 2,ప్రజాజ్యోతి :** భద్రాచలం పుణ్యక్షేత్రంలోని బేడా మండపంలో అర్చకులు బుధవారం స్వామివారికి నిత్యకల్యాణం నిర్వహించారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతం పలికి ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్యబలిహరణం, నిత్యపూజలు జరిపారు. అనంతరం బేడా మండపంలో స్వామివారికి శాస్త్రోక్తంగా నిత్యకల్యాణం నిర్వహించారు. కల్యాణంలో పాల్గొన్న జంటలకు ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు, ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రకృతిని పూజించే పండుగ

**గిరిపుత్రుల శీత్లా పండుగపై ప్రజాజ్యోతి ప్రత్యేక కథనం**

- పశువులను తమ శిశువులుగా చూసే సంప్రదాయం
- వాటికి రోగ పీడలు తగలకుండా చేసే దేవతారాధన
- సప్త మాతృకుల ఆరాధనే ఈ పండుగా
- తరతరాల నుండి ఒకే ఆచారం



**టేకులపల్లి,జులై 02, ప్రజాజ్యోతి:** శీత్లా పండుగను పెద్ద పుసాల కార్తె మొదటి మంగళవారం అనగా జులై 8న జాతి మొత్తం ఒకే రోజున జరుపుకొని లంబాడి జాతి ఐక్యతను చాటుకోవాలి.గిరిజనుల కట్టు బొట్టు వేషధారణ ఆచార వ్యవహారాలు, సంస్కృతి సాంప్రదాయాలు అతి పవిత్రంగా ఉంటాయి. ప్రకృతిని పూజించడం,ప్రేమించడం గిరిజనుల ప్రత్యేకత అలాగే పండుగ సందర్భాల్లో పశువులను అలంకరించడం గిరిజన జాతి పూర్వీకుల నుండి ఆనవాయితీగా వస్తుంది.ప్రతి సంవత్సరం పెద్ద పుసల కార్తె మొదటి లేదా రెండో మంగళవారం గిరిజన జాతి శోభ ఉట్టిపడేలా సీత్లా పండుగను జరుపుకోవడం ఆనవాయితి. ఈ పండుగను రాష్ట్రవ్యాప్తంగా ఒకే సారి జరుపుకోవాలని గత 10 సంవత్సరాలుగా సేవాలాల్ సేన గిరిజన

2 లో..

## ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రజలు, అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్




**కొత్తగూడెం కలెక్టరేట్, జులై 2, ప్రజా జ్యోతి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎడతెరిపి లేకుండా విస్తారంగా కురుస్తున్న వర్షాల కారణంగా నదులు,వాగులు, చెరువులు పొంగిపొర్లే అవకాశం ఉందని, రోడ్లపైకి నీరు చేరే పరిస్థితులు ఉంటాయని , కావున ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని, బయటకు రావాల్సి వస్తే అప్రమత్తంగా ఉండాలని, అదేవిధంగా అధికారులు , సిబ్బంది కూడా అప్రమత్తంగా ఉండి ప్రజలకు అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సెల్ఫీలు తీసుకోవడానికి పొంగిపొర్లుతున్న వాగులు, చెరువులు, నదుల వద్దకు వెళ్లి ప్రమాదాలకు లోనుకావద్దని ఆయన సూచించారు.విపత్కర పరిస్థితులు తలెత్తినప్పుడు ప్రజలు తక్షణమే జిల్లా కలెక్టరేట్ లో....... లేదా ఆర్డీవో కార్యాలయాల్లో ......ఏర్పాటు చేసిన హెల్ప్ లైన్ నంబర్లకు, లేదా తమ మండల తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాలకు కాల్ చేసి సమాచారం అందించి సహాయం పొందవచ్చని కలెక్టర్ తెలిపారు.జిల్లా అధికారులు, డివిజన్ స్థాయి అధికారులు

మిగతా 2 లో...

## బిజెపి పార్టీ రాష్ట్ర నూతన అధ్యక్షుడు రామచంద్ర రావు కలిసిన వి. హతీరం నాయక్



**టేకులపల్లి,జులై 02, ప్రజాజ్యోతి :** తెలంగాణ రాష్ట్ర బీజేపీ పార్టీ నూతన అధ్యక్షుడుగా ఎన్నిక అయినా ఎన్.రామచంద్రరావును హైదరాబాద్ లో సాగర్ రోడ్ శ్రీ వేధ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ లో బుధవారం మర్యాదపూర్వకంగా

2 లో...

# విద్యుత్ ఉద్యోగ కార్మిక సమస్యలను పరిష్కరించాలి

- సిఐటియు ఎన్ పి డి సి ఎల్ కంపెనీ కమిటీ
- సిఎండి తోపాటు నూతన డైరెక్టర్ ను కలిసి వినతి పత్రం సిఐటియు కంపెనీ కమిటీ



**భద్రాచలం టౌన్, జులై 2(ప్రజాజ్యోతి)** :విద్యుత్ శాఖలో ఉద్యోగులు కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆ సంస్థ సీఎండి వరుణ్ రెడ్డి తో పాటు నూతన డైరెక్టర్లు అయిన ప్రభాకర్ రావు మధుసూదన్ మోహన్ రావు తిరుపతిరెడ్డిలను టీఎస్ ఎన్పీడీసీఎల్ కంపెనీ ప్రతినిధుల బృందం వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా టీఎస్ ఎన్పీడీసీఎల్ కంపెనీ రాష్ట్ర కార్యదర్శి బొల్లి వెంకట్ రాజు మాట్లాడుతూ విద్యుత్ శాఖలో వెంటనే బదిలీలు చేపట్టాలని ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని కోరారు. అదేవిధంగా జేఎల్ఎం నోటిఫికేషన్ లో అన్ మాన్ కార్మికులకు అవకాశం ఇవ్వాలని అన్నారు. జేఎల్ఎం జూనియర్ అసిస్టెంట్ నియమాకాలను వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు.పీసు రేట్ కార్మికులైన బిల్ కలెక్టర్లు, స్టోర్ మీటర్ రీడర్లకు కనీస వేతనాన్ని అమలు చేయాలని కోరారు. అదేవిధంగా ఆ కార్మికులకు ఈఎస్ఐ సౌకర్యాన్ని అమలు చేయాలని సబ్ స్టేషన్ లలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని భూపాలపల్లి ములుగు జిల్లాలోని ఆర్టిజన్లకు పేడ్ హాలిడేస్ తోపాటు పని భారాన్ని తగ్గించాలని వినిపించారు. టీఎస్ ఎన్పీడీసీఎల్ కంపెనీ ప్రతినిధులు సిఐటియు నాయకత్వం విన్నపించిన అంశాలపై సిఎండి తోపాటు డైరెక్టర్లు సానుకూలంగా స్పందించి వీలైనంత త్వరగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కంపెనీ అధ్యక్షులు ఆంజనేయులు వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం ప్రసాద్ వరంగల్ కార్యదర్శి ఎమ్మెల్ శ్రీనివాస్ హనుమకొండ కార్యదర్శి ప్రశాంత్ జనగామ అధ్యక్షులు కుమారస్వామి భద్రాచలం అధ్యక్షులు కే శ్రీనివాస్ ఖమ్మం జేఏసీ చైర్మన్ గుంట శ్రీనివాస్ ఓబీ సభ్యులు వర్మ సిఐటియు జిల్లా యూనియన్ నాయకులు కొలగాని రమేష్ ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కనకదుర్గ దేవస్థాన బహిరంగ వేలం పాట







**పాల్వంచ(రూరల్),జూలై 02,ప్రజా జ్యోతి:**పాల్వంచ మండలం లోని కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి)నందు వేలం పాట నిర్వహించారు.ఈ వేలం పాట కార్యక్రమం బుధవారం ఉదయం 11-00 గం॥ల నుండి అమ్మ వారికి చెందిన రెండు (2) ఏసీ కొత్త కాంప్లెక్స్లోని షాపు నెం-1, 2, 4 ను మూడు సంవత్సరముల కాలపరిమితికి లీజు/లైసెన్సు హక్కు పొందుటకు, పాత కాంప్లెక్స్ లోని షాపు నెం- 04,తలనీలాలు ప్రోగుచేసుకొను,చీరలు ప్రోగు చేసుకునే లైసెన్సుహక్కు, పూలు,పూలదండలు అమ్ముకొనుటకు, తీసు కొను హక్కు 11 నెలల కాలపరిమితికి లీజులు లైసెన్సు హక్కులు పొందుటకు దేవస్థానం తరపున ప్రోగుచేసిన చీరల అమ్మకము,పాత షాపు నెం-1 లోని బల్లలు,బొమ్మలు,ఇతర వస్తువుల అమ్మకమునకు,శివాలయంలోని కొబ్బరిచిప్పలు ప్రోగుచేసుకొను లైసెన్సు హక్కునకు సీల్డ్ టెండర్-బహిరంగ వేలం పర్యవేక్షణాధికారి,ఉమా సోమలింగేశ్వరస్వామి,దేవస్థాన కార్యనిర్వహణాధికారి వి.ఎల్.వి.వెంకట్రావు పర్యవేక్షణలో నిర్వహించగా,కొత్త కాంప్లెక్స్లోని షాపు నెం-4 నెలకు రూ.38,000/-లకు పాటి వీరభద్రం,దేవాలయ ఆవరణలో ఫోటోలు తీసుకునే లైసెన్సుహక్కునకు 11 నెలల కాలపరిమితికి రూ.95,000/-లకు వై.సుస్మిత,భక్తులు అమ్మవారికి మొక్కుబడి గా సమర్పించిన తలనీలాల ప్రోగుచేసుకునే లైసెన్సు హక్కునకు 11 నెలల కాలపరిమితికి గాను రూ.9,75,000/- లకు ఎ, నాగయ్య,నల్గొండ హెచ్చు పాట పాడియున్నారు.ఏసి ఫంక్షన్హాల్-1, 2 లకు,మిగతా వేలం పాటలకు పాటదారులు ఎవరు రానందున తేది:2025 జూలై 18 రోజుకు వాయిదా వేయడం జరిగింది.ఈ వేలంపాటలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి,పాలకమండలి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ధర్మకర్తలు చీకటి కార్తీక్, అడుసుమిల్లి సాయిబాబా,పెండ్లి రామిరెడ్డి,చెవుగాని పాపా రావు, చెరుకూరి శేఖర్ బాబు,శనిగారపు శ్రీనివాసరావు,సిబ్బంది,భక్తులు పాల్గొన్నారు.

## మలేరియా నివారణపై వైద్య అధికారుల పర్యటన..





**అన్నపురెడ్డిపల్లి, జూలై 2, ప్రజా జ్యోతి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మలేరియా నివారణ చర్యల భాగంగా జిల్లా మలేరియా నియంత్రణ కార్యక్రమ అధికారి స్పందన, సహాయ అధికారి కుమారస్వామి చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి మండలాల్లో పర్యటించారు. అయ్యన్నపాలెం, దామరచర్ల, ఎర్రగుంట గ్రామాల్లో ఇంటి పరిసరాల్లో నిల్వ ఉన్న నీటి ప్రాంతాల్లో లార్వా గుర్తించి, స్థానికులకు జాగ్రత్తలు సూచించారు.చంద్రుగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి, పరిశ్రమశాలా సేవలు, నమోదు పత్రాలను పరిశీలించారు. వర్షాకాలం నేపథ్యంలో వేర్వేరు నమోదుల పుస్తకాలను సక్రమంగా నిర్వహించాలని పరిశీలకునికి సూచనలు చేశారు. అనంతరం అన్నపురెడ్డిపల్లి మండలానికి చెందిన పెద్దిరెడ్డిగూడెం గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన వైద్య శిబిరాన్ని పరిశీలించారు. ప్రతి ఇంటిని వారానికి ఒక్కసారైనా సందర్శించి, లార్వా నివారణ చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆరోగ్య సిబ్బందికి సూచించారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జ్వరాల విషయంలో నిర్లక్ష్యం చేయకుండా తక్షణమే వైద్య సహాయం తీసుకోవాలని, ఇంటి చుట్టుపక్కల నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇటువంటి జాగ్రత్తలతో మలేరియా, డెంగ్యూ వ్యాధుల బారిన పడకుండా నివారించవచ్చని తెలియజేశారు.ఈ పర్యటనలో మలేరియా అధికారి స్పందన, సహాయ అధికారి కుమారస్వామి ,చంద్రుగొండ వైద్యాధికారిణి తనూజ, ఎర్రగుంట వైద్యాధికారిణి ప్రియాంక, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఉదృతంగా ప్రవహిస్తున్న తూర్పుగూడెం వాగు

**టేకులపల్లి, జులై 02, ప్రజాజ్యోతి:** టేకులపల్లి మండలం ప్రగల్లపాడు పంచాయతీ తూర్పు గూడెం వద్ద వాగు ఉధృతంగా ప్రవహిస్తూ ఉండడంతో అటువైపుగా ప్రయాణం చేసే ప్రయాణికులు ప్రత్యామ్నాయ మార్గాలకు ఎంచుకోవాలని సుజాతనగర్, జూలూరుపాడు, అటువైపుగా ప్రయాణించేవారు వేరే మార్గాల ప్రయాణించాలని తగు జాగ్రత్తలు తీసుకొని ప్రయాణ మార్గాలు సులభం చేసుకోవాలని మండలంలో విస్తృతంగా కురుస్తున్న వర్షాలతో వాగులు వంకలు ప్రవహించడంతో ప్రజలు రాకపోకలు తగ్గించి ఇళ్లలోంచి అత్యవసరం ఉంటనే బయటకు రావాలని అధికారులు సూచనలు చేస్తున్నారు.

## ప్రజారోగ్యంపై వైద్యులు దృష్టి సారించాలి : సీపీఎం



**బూర్గంపహాడ్, జూలై 2 (ప్రజా జ్యోతి) :**మండలంలో ప్రజారోగ్యం పై వైద్యులు దృష్టి సారించాలని సీపీఎం మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు కోరారు. వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో వ్యాధులు పొంచి ఉన్నాయని, ఈ వర్షాల కారణంగా దోమలు విజృంభించి మలేరియా, డెంగ్యూ జ్వరాలు వచ్చే అవ కాశం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వైద్యులు సైతం వైద్యశిబిరా లు ఏర్పాటు చేసి రోగుల ఆరోగ్యంపై దృష్టి సారించాలన్నారు. మండలంలో వర్షాకాలం నేపథ్యంలో పారిశుధ్యం లోపించే అవకాశం ఉందని, మురుగు పేరుకుపోయి దోమలు వ్యాప్తి చెందుతాయని, ఈ సమయంలో ప్రజలు జాగ్రత్తలు పాటించాలన్నారు. మురుగునీటి కాల్వలు, నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో పంచాయతీ అధికారులు బ్లీచింగ్ చల్లించాలని, మరోపక్క ఆరోగ్యశాఖ ప్రజలకు వ్యాధులు దరిచేరకుండా చూడాల్సిన అవసరం ఉందన్నారు

## ట్రైబల్ మ్యూజియానికి సందర్శకుల తాకిడి



**భద్రాచలం, జూలై 28,ప్రజాజ్యోతి :**భద్రాచలం ఐటీడీఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియానికి సందర్శకుల తాకిడి పెరుగుతోంది. భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో స్వామివారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తులు, పర్యాటకులు సమీపంలోని ట్రైబల్ మ్యూజియాన్ని సందర్శిస్తున్నారని ఐటీడీఏ పీవో రాహుల్ తెలిపారు. ట్రైబల్ మ్యూజియానికి వచ్చే సందర్శకుల విషయాన్ని నిర్వాహకుల ద్వారా ఆయన తెలుసుకున్నారు. దేవస్థానానికి వచ్చే భక్తులు తప్పనిసరిగా మ్యూజియం సందర్శించడానికి భద్రాచలం ఆటో రిక్షా యూనియన్లతో సమావేశం నిర్వహించి అవగాహన కల్పించడంతో పాటు ఆటోడ్రైవర్ల సహకారం వల్ల భక్తులు మ్యూజియంను సందర్శిస్తున్నార న్నారు. బుధవారం హైదరాబాద్ నుంచి వచ్చిన మహిళా భక్తులు ఆటోరిక్షాల ద్వారా మ్యూజియం అడ్రస్ తెలుసుకుని సందర్శించి పాతతరం గిరిజన పెయింటింగ్ చిత్రాలు, కళాఖండాలు తనివితీరా చూసి ఆనందం వ్యక్తం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్ఈవో ప్రభాకర్రావు, మ్యూజియం ఇన్చార్జ్ వీరాస్వామి, సిబ్బంది మాధవి, మణికుమారిలు పాల్గొన్నారు.

## బాలలను పనిలో పెట్టుకుంటే చర్యలు



**ఇల్లందు, జులై 2, ప్రజాజ్యోతి:**బాల బాలికలను పనిలో పెట్టుకున్న వారిపై చర్యలు తప్పవని ఇల్లందు సబ్ డివిజన్ ఆపరేషన్ ముస్కాన్ ఇంచార్జ్, ఎస్ఐ సూర్య హెచ్చరించారు. బుధవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జూలై 1 నుండి జూలై 30వ తేదీ వరకు ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వీధి బాలలు, బాల కార్మికులను గుర్తించి వారిని విముక్తి చేయనున్నట్లు పేర్కొన్నారు. చిన్నచితిక పనులు చేసే తల్లిదండ్రులు వారి పిల్లలను చదివించలేక పనుల్లో పెడుతున్నారని, అలాంటి వారిని గుర్తించి సాంఘిక సంక్షేమ హాస్టల్స్, గురుకుల పాఠశాలలో చేర్పించే అవకాశం ఉందన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా బాల బాలికలను పనులలో పెట్టుకొని వెట్టిచాకిరి చేయిస్తే కేసులు నమోదు చేసి, జరినామా విధిస్తామని హెచ్చరించారు. ఎక్కడైనా బాల కార్మికులు పనిచేస్తే తమకు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు. ఈ టీంలో చైల్డ్ వెల్ఫేర్ అధికారులు, లేబర్ అధికారులు ఉంటారని తెలిపారు.